CCE RF/PF/RR/PR/NSR/NSPR(A)/666/002

**A**

**ಮಾರ್ಚ್/ಏಪ್ರಿಲ್ 2024 ರ ಪರೀಕ್ಷೆ - 1**

**MARCH/APRIL 2024 EXAMINATION-1**

ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 12 ]
Total No. of Printed Pages : 12 ]

ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 45 ]
Total No. of Questions : 45 ]

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 04-L**
**Code No. : 04-L**

**CCE RF/PF/RR/PR/NSR/NSPR**
**FULL SYLLABUS**

Question Paper Serial No.

# ವಿಷಯ : ಪ್ರಥಮ ಭಾಷೆ — ತೆಲುಗು

# Subject : First Language — TELUGU

**(ಶಾಲಾ ಅಭ್ಯರ್ಥಿ / ಖಾಸಗಿ ಅಭ್ಯರ್ಥಿ / ಶಾಲಾ ಪುನರಾವರ್ತಿತ ಅಭ್ಯರ್ಥಿ / ಖಾಸಗಿ ಪುನರಾವರ್ತಿತ ಅಭ್ಯರ್ಥಿ / ಎನ್.ಎಸ್.ಆರ್. / ಎನ್.ಎಸ್.ಪಿ.ಆರ್.)**

**(Regular Fresh / Private Fresh / Regular Repeater / Private Repeater / NSR / NSPR)**

ದಿನಾಂಕ : 25. 03. 2024 ] [ Date : 25. 03. 2024

ಸಮಯ : ಬೆಳಗ್ಗೆ 10-15 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 1-30 ರವರೆಗೆ ] [ Time : 10-15 A.M. to 1-30 P.M.

ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 100 ] [ Max. Marks : 100

*విద్యార్థులకు సాధారణ సూచనలు :*

**Cut here/ಇಲ್ಲಿ ಕತ್ತರಿಸಿ**

1. ఈ ప్రశ్నపత్రిక 45 ప్రశ్నలు కల్గియున్నది.
2. ఈ ప్రశ్నపత్రికను రివర్స్ జాకెట్‌తో ద్వారా సీల్ చేయబడినది. పరీక్ష ప్రారంభమయ్యే సమయానికి మీ ప్రశ్నపత్రికయొక్క కుడివైపు పార్శ్వభాగాన్ని కత్తరించండి (బాణాన్ని అనుసరించి) ఎడమవైపు పార్శ్వభాగాన్ని కత్తరించరాదు. ప్రశ్నపత్రికలో పుటలు అన్నీ ఉన్నాయా అని పరీక్షించుకోండి.
3. ప్రశ్నలకు ఎదురుగా ఇవ్వబడిన సూచనలను అనుసరించండి.
4. కుడివైపు మార్జిన్‌లో ఇవ్వబడిన అంకెలు ప్రశ్నలకు కేటాయించబడిన గరిష్ఠ అంకములు / మార్కులను సూచించును.
5. ప్రశ్నపత్రికకు జవాబు రాయుటకు కేటాయించిన గరిష్ఠ సమయాన్ని ప్రశ్నపత్రిక పైభాగంలో సూచించబడమైనది. అందులో ప్రశ్నపత్రిక చదవటానికి కేటాయించిన 15 నిమిషాల సమయం కూడా కల్గియున్నది.
6. మీకు ఇవ్వబడిన ప్రశ్నపత్రిక వర్షన్ మరియు మీ ప్రవేశపత్రములో ముద్రించబడిన ప్రశ్నపత్రిక వర్షన్ ఇవి రెండూ ఒకటే అని నిర్ధారించుకొనండి.

ಇಲ್ಲಿಂದ ಕತ್ತರಿಸಿ

**25. 03. 2024**

**TEAR HERE TO OPEN THE QUESTION PAPER**
**ಪ್ರಶ್ನೆಪತ್ರಿಕೆಯನ್ನು ತೆರೆಯಲು ಇಲ್ಲಿ ಕತ್ತರಿಸಿ**

**Tear here**

**I. కింది ప్రశ్నలకు దిగువన నాలుగు జవాబులు ఇవ్వబడినవి. వాటిలో సరియైన జవాబును క్రమాక్షరముతో పాటు రాయండి :** **6 × 1 = 6**

1. కొ౹ఉకున్, కై — ఇవి ఈ విభక్తికి చెందిన ప్రత్యయాలు

(ఎ) ప్రథమా విభక్తి

(బి) ద్వితీయా విభక్తి

(సి) తృతీయా విభక్తి

(డి) చతుర్థీ విభక్తి

2. దుర్యోధనుడు, శకుని, భీముడు, దుశ్శాసనుడు — ఇందలి గుంపుకు చెందని పదాన్ని గుర్తించండి

(ఎ) శకుని

(బి) దుర్యోధనుడు

(సి) భీముడు

(డి) దుశ్శాసనుడు

3. ‘సాగరం’ — ఇది ఈ గణమగును

(ఎ) ‘భ’ గణం

(బి) ‘న’ గణం

(సి) ‘ర’ గణం

(డి) ‘త’ గణం

4. ‘రాజాధిరాజు’ — ఇది ఈ సంధియగును

(ఎ) సవర్ణదీర్ఘ సంధి

(బి) గుణ సంధి

(సి) యణాదేశ సంధి

(డి) వృద్ధి సంధి

5. ‘అష్టదిగ్గజములు’ — ఇది ఈ సమాసమగును

(ఎ) ద్వంద్వ సమాసం

(బి) ద్విగు సమాసం

(సి) షష్ఠీతత్పురుష సమాసం

(డి) కర్మధారయ సమాసం

6. నీరు, తోయం, జలం — ఈ పదాలకు సరియైన పర్యాయ పదం

(ఎ) అగ్ని

(బి) ఉదకం

(సి) వాయువు

(డి) క్షీరము

**II. కింది వాటికి పద సంబంధాలను రాయండి :** **4 × 1 = 4**

7. ఐ, ఔ లు : వృద్ధులు :: అ, ఈ, ఏ లు : ......................... .

8. గుణం : గొనం :: విద్య : ......................... .

9. ధైర్యం × అధైర్యం :: ఆశ × ......................... .

10. ధేనువు = ఆవు :: క్రేపు = ......................... .

**III. కింది ప్రశ్నలకు ఒక వాక్యములో జవాబులు రాయండి :** **7 × 1 = 7**

11. కుంతీదేవి ఎలాంటి పుత్రులను కన్నది ?

12. ఘోషయాత్రకు వెళ్ళటానికి పురికొల్పినదెవరు ?

13. ఇన్ఫోసిస్ అధినేత ఎవరు ?

14. రైతుకు బాగా పరిచయమైన గ్రంథాలు ఏవి ?

15. కవులు, కళాకారులు దేనిని ప్రతిఘటించాలి ?

16. 'సామెతను' సంస్కృతంలో ఏమని పిలుస్తారు ?

17. తండ్రిమాట కోసం అడవికి వెళ్ళింది ఎవరు ?

**IV. కింది ప్రశ్నలకు మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి : 10 × 2 = 20**

18. రామాయణానికి, ఆనెగొందికి గల సంబంధమేమి ?

19. కవికి హాయిగొల్పినదేది ?

20. తల్లి మాటలు విని కర్ణుడు ఏమని సమాధానమిచ్చాడు ?

21. పాండవాంగన ఎలా బాధపడాలని కర్ణుడు ఆశిస్తాడు ?

22. ఉద్యోగి జీవితం ఎలా సాగిపోతుంది ?

23. రైతుకు ఇష్టమైన ఆటలు ఏమిటి ?

24. సాహిత్య కళాభిజ్ఞతను ఎలా పొందవచ్చు ?

25. సామెతలు ఎన్నిరకాలు ? అవి ఏవి ?

26. వృద్ధ మాతాపితల పరిస్థితి ఎలాంటిది ?

27. భట్టుమూర్తి ఎలాంటివాడు ? అతనికి గల కవితా లక్షణాలేమిటి ?

**V. కింది కవుల కాలము, బిరుదము మరియు రచనలను తెల్పండి : 2 × 3 = 6**

28. డా. దాశరథి కృష్ణమాచార్యులు

29. పి.వి. చలపతి రావు

**VI. కింది పద్య పాదమునకు గణవిభజన చేసి, యతిని గుర్తించి, ఏ పద్య పాదమో తెలుపుము : 1 × 3 = 3**

30. పులికి ప్రదక్షిణించి తలపుంబటకున్ సదృశ్యంబుగాగనన్

**VII. కింది వాక్యమునందలి అలంకారమును వివరించండి :** **1 × 3 = 3**

31. రాముడు కృష్ణుని వలె సుందరమైనవాడు.

**VIII. కింది సామెతలలో ఒకదానిని వివరించండి :** **1 × 3 = 3**

32. సాధనమున పనులు సమకూరుధరలోన.

***లేదా***

కడవంత గుమ్మడికాయ కత్తిపీటకులోకువ.

**IX. కింది వానికి సందర్భములను వివరించండి :** **6 × 3 = 18**

33. వనధి లోపల లంక వడిగూలగంటి.

34. మూతినిడకు ముగ్రసత్త్వములు గల నీటన్.

35. ఎవ్వడింక వదలింపగనోపెడు మోహబంధముల్.

36. ఆమె భావోద్వేగం వర్ణనాతీతం.

37. కాయలతో పాటు కౌరవులును జలజల రాలిపడినారు.

38. ఏ పుట్టలో ఏ పామున్నదో ఎరుగుట దుర్లభం కదా!

**X.** కింది పద్యానికి సారాంశాన్ని రాయండి : **1 × 4 = 4**

39. ఈవు పెట్టక అన్నమేలేదు భువికి
నీవు పోయక నీరమేలేదెవరికి
నీవింత కష్టించి నిర్మించకున్న
కంటకాటవిగాక కలదె మానుషత ?

**XI.** కింది పద్యమును పాదభంగం లేకుండా రాయండి : **1 × 4 = 4**

40. భూషలుగావు ....................................................

..................................................................

..................................................................

....................... భూషణముల్ నశియించునన్నియున్.

**లేదా**

ఆకాశంబును ....................................................

..................................................................

..................................................................

................................................ భక్తచింతామణీ !

**XII. కింది ప్రశ్నలలో ఏవేని రెండు ప్రశ్నలకు ఎనిమిది లేదా పది వాక్యములలో జవాబులు రాయండి :** **2 × 4 = 8**

41. ఇంద్ర సభలోనికి ప్రవేశించిన వజ్రనాభుని దౌష్ట్యాలను వివరించండి.

*లేదా*

కశ్యపుడు ఇంద్రుని ఆపద నుంచి ఎలా గట్టెక్కించాడు ?

42. కంబారగారి బాల్యం, విద్యాభ్యాసం గురించి రాయండి.

*లేదా*

కంబారగారి నవలా రచనను గురించి వివరించండి.

**XIII. కింది గద్యాన్ని చదివి దిగువన యిచ్చిన ప్రశ్నలకు సరియైన జవాబులు రాయండి :**

**1 × 4 = 4 ( 2 × 2 = 4 )**

43. ప్రాంతాలు వేరైనా, భాష ఏదైనా అక్షరాభ్యాసానికి వాడేది పలక మాత్రమే. ఓనమాలకు ప్రతీకగా అంతర్జాతీయ స్థాయిలో మార్కాపురం పలకఖ్యాతిగాంచింది. పలకను భారతదేశంలో మొదటి సారిగా 1914 లో ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం రాయవరం గ్రామానికి చెందిన కృష్ణమూర్తి అనే వ్యక్తి కనుగొన్నారు. ఇసుకపై జరిగే అక్షరాభ్యాసం అప్పటి నుంచి పలకనెక్కింది. కృష్ణమూర్తి సైన్యంలో పని చేస్తూ యుద్ధ సమయంలో పారిపోయి వచ్చి మార్కాపురం పలక గనుల్లో తలదాచుకొన్నాడు. ఆ సమయంలోనే అక్కడి రాళ్ళతో ఒక రాయిపై మరో రాయితో రాయగా అద్భుతంగా అందంగా అక్షరాలు కనిపించాయి. అలాగే అక్కడ కొండల్లో దొరికిన రాయి, పొరలు పొరలుగా చీల్చవచ్చని గ్రహించాడు.

కృష్ణమూర్తి చతురస్రాకారంలో రాయిని తయారుచేసి కుమారుడికి ఇవ్వడంతో ప్రజలందరూ ఆశ్చర్యపోయారు. అనంతరం కొద్దికాలానికి పలకకు రక్షణగా ఫ్రేమ్ బిగించాడు. దీంతో ఈ విషయం చుట్టుప్రక్కల వ్యాపించి రాయవరం ప్రాంతంలో పలుగు, పార పట్టి రాయి తవ్వకం ప్రారంభించారు. క్రమేణా రాయవరంలో ఫ్యాక్టరీలు వెలసి పలకల తయారీ ప్రారంభమైంది.

*ప్రశ్నలు :*

అ) భారతదేశంలో మొదటిసారిగా పలకను, ఎవరు ఎప్పుడు కనుగొన్నారు ?

ఆ) రాయవరంలో పలకల తయారీ ఫ్యాక్టరి ఎలా ప్రారంభమైంది ?

**XIV. కింది వానిలో *ఒకదానికి* లేఖ రాయండి :** **1 × 5 = 5**

44. మీ నగరంలో దోమల బెడద నివారించమని మున్సిపల్ శాఖా అధికారిగారికి ఒక లేఖ వ్రాయుము.

*లేదా*

మీ పాఠశాలలో జరిగిన గణతంత్ర దినోత్సవం గురించి వివరిస్తూ నీ మిత్రునికి లేఖ వ్రాయుము.

**XV.** కింది వానిలో *ఒకదానికి* **15** వాక్యాలకు మించకుండా వ్యాసమును రాయండి : **1 × 5 = 5**

45. విద్యార్థులు – సంఘసేవ.

***లేదా***

వార్తాపత్రికలు.

DO NOT WRITE ANYTHING HERE